ఉచితంగా ఆస్తమా ఔషధం పంపిణీ


ఆస్తమా మందు వేస్తున్న నిర్వాహకులు

మేడ్చల్‌రూరల్: మృగశిర కార్తి సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సాయిగీత ఆశ్రమంలో ఉచిత ఆస్తమా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పెద్దఎత్తున ఆస్తమా బాధితులు, ప్రజలు హాజరు కాగా.. ఆశ్రమ నిర్వాహకులు ఉచితంగా ఆస్తమా మందు పంపిణీ చేశారు.

బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్


నియామకపత్రం అందుకుంటున్న శ్రీధర్

ఘట్‌కేసర్: బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా చెల్లక శ్రీధర్ ఎంపికయ్యాడు. వికసిత్ భారత్‌లో భాగంగా 11 ఏళ్ల బీజేపీ పాలనపై మున్సిపాలిటీలో ఆదివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో బీజేపీ మున్సిపల్ ఇన్‌చార్జ్ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. పార్టీ మున్సిపల్ పదవి బాధ్యత మరింత పెంచిందని, తనపై నమ్మకం ఉంచిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌ముదిరాజ్, కార్యదర్శి ఆంజనేయులు, కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

కీసరలో బీజేపీ కార్యశాల


కార్యశాలలో పాల్గొన్న బీజేపీ నేతలు

కీసర: బీజేపీ కీసర మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన సందర్భంగా కీసర మండల బీజేపీ కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కీసర మండల అధ్యక్షుడు కోల బాలరాజుయాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని ఆధ్వర్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నాయకులు వెంకన్న, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నాగరాజు, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటన


ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అల్వాల్: నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌లోని సాయికృష్ణ ఎన్‌క్లేవ్ ఫేజ్–1,2లో ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో సీసీరోడ్డు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, కాలనీవాసులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్: పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన నేతలు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఎవ్వరికీ కష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. ఈ మేరకు చిలుకానగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత సత్యవతి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన ఆదివారం ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబసభ్యులతో కలిసి ముచ్చటించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. స్థానిక నేతలు తదితరులున్నారు.

నిరుపయోగంగా మేడ్చల్ రైతు బజార్



వారాంతపు సంతలో జనం



కూరగాయల మార్కెట్‌కు మోక్షమెప్పుడో ?

జాడలేని ఇంటిగ్రేటెడ్ మార్కెట్
- నిరుపయోగంగా రైతుబజార్
- వారాంతపు సంతలపైనే ఆధారపడుతున్న ప్రజలు

మేడ్చల్: మేడ్చల్ గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయికి ఎదిగి ఏళ్లు గడుస్తున్నా.. వసతులు మాత్రం మెరుగుపడటం లేదు. మేడ్చల్ సహా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల అవసరాల కోసం కనీసం ఒక మార్కెట్ లేకపోవడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే పట్టణంలో వసతులు ఏవిధంగా ఉన్నాయో అర్థమవుతోంది.

నగరానికి వెళ్లాల్సిందే..

మేడ్చల్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో కింది బస్తీలోని చెరువు వద్ద చేపల మార్కెట్, అక్కడే కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేశారు. ఓటర్లు 10 వేల నుంచి 50 వేలమందికి పెరిగినా.. మార్కెట్ మాత్రం అదే ఉంది. దీంతో అధికంగా కూరగాయలు కావాలంటే నగరంలోని బోయిన్‌పల్లికి పరుగెత్తాల్సిందే. లేదంటే సిద్దిపేట్ జిల్లా వంటమామిడికి పోవాల్సిన పరిస్థితి ఉంది.

మార్కెట్‌లేని మేడ్చల్...

చిన్న చిన్న పట్టణాల్లో గత ప్రభుత్వాలు ఇంటగ్రేటెడ్ మార్కెట్లు అభివృద్ధి చేశాయి. 2–3 ఎకరాల స్థలం కేటాయించి అందులోనే పూలు, పండ్లు, మాంసం, కూరగాయలు ఇలా అన్ని ఒకే చోట లభించేలా ఏర్పాట్లు చేసి ప్రజలు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. మేడ్చల్‌కు మాత్రం ప్రత్యేకంగా మార్కెట్ లేకుండా పోయింది.

ఒక్కో వస్తువుకు.. ఒక్కో ప్రాంతానికి..

చేపల కోసం కింది బస్తీ, మటన్, చికెన్ కోసం రోడ్ల పక్కన, కూరగాయల కోసం రెండు మూడు చోట్లకు లేదా వారంతపు సంతలపై ఆధారపడాల్సి వస్తుంది. పండ్లు, పూలు కావాలంటే వివేకాంద విగ్రహం నుంచి మార్కెట్ వరకు తిరగాలి. ఇలా ఒక్కో వస్తువు కోసం ఒక్కో ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుంది.

వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా..

రైతు బజారు స్థలం సమీప కాలనీల్లో ఉండే వారి వాహనాలకు పార్కింగ్ కేంద్రంగా మారింది. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందనే విమర్శలున్నాయి.

జాడలేని ఇంటిగ్రేటెడ్ మార్కెట్..

మేడ్చల్‌లో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్ స్థలంలో పట్టణ ప్రజల కోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసినా అది శిలాఫలకానికే పరిమితమైంది. నిర్మాణం, నిధులకు తీర్మానాలు చేసినా కార్యరూపం మాత్రం దాల్చలేదు. రైతుబజారును అభివృద్ధి చేసి. కూరగాయాలు, పండ్లు, పూలమార్కెట్ ఏర్పాటు చేస్తే పట్టణ రోడ్లపై సగం సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

పండించిన పంటను విక్రయించేదెలా..

మేడ్చల్ రైల్వేస్టేషన్ రోడ్డులో రైతులు, వినియోగదారుల కోసం రైతుబజారు ఏర్పాటు చేసినా.. రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోంది. మేడ్చల్ ప్రాంతంలో రైతులు పండించిన కూరగాయాలు విక్రయించే స్థితి లేకపోవడంతో రైతుబజారు ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోయింది. స్టాల్స్ గదులు ఏర్పాటు చేసి బాగానే ఉన్న పాలకుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారింది.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


మాట్లాడుతున్న ఆంజనేయులుయాదవ్, అరుణ్‌కుమార్ తదితరులు

ఘట్‌కేసర్: పేద, పీడిత ప్రజల కోసం అంబేడ్కర్ నిరంతరం పోరాటం చేశారని, ఆయన మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులుయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ బాధ్యుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగులు తమ ఓట్లను తామే వేసుకుని రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు. దోపిడీకి గురైన ప్రతి ఒక్కరికి గౌరవం, స్వేచ్ఛ, హక్కులు కల్పించి సమాజాన్ని సమానత్వం మార్గంలో నడిపించిన మహనీయుడని కొనియాడారు. నర్సింగ్‌రావు, రాములు, రాజేష్‌కుమార్, బి. నర్సింగ్‌రావు, గణేశ్‌గౌడ్, కృష్ణంరాజు, ఆనంద్, రామప్ప, విష్ణు, లలిత్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన


ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మాల్లారెడ్డి

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడలో గణపతిస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమాదేవి, రాములుగౌడ్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, భోజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఉత్తమ విద్యార్థులను అందించడం అభినందనీయం

బీజేపీ నేత పేరాల శేఖర్‌జీ

నాగోలు: విద్యార్థులకు ఉత్తమమైన శిక్షణ, విద్య అందిస్తూ వారిని ఉన్నత స్థానాల్లో నిల్పుతున్న రేయాన్ సైనిక్ స్కూల్స్ యాజమాన్యం నిబద్ధతను అభినందించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్‌జీ అన్నారు. ఆలిండియా సైనిక్ స్కూల్–2025 ఫలితాలలో 6,వ తరగతి, 9వ వతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో మొదటి ర్యాంక్, 4వ ర్యాంక్‌లతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల సక్సెస్ మీట్‌ను ఆదివారం నాగోలులోని రేయాన్ సైనిక్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పరీక్షలలో విజయం సాధించిన హనీష్ రెడ్డి, అమృత్ యాదవ్, శ్రీతేజ, సాకేత్, దీక్షత్‌రాజ్‌రెడ్డి, అక్షిత్‌రెడ్డి, అకున్ బాలాజీ, భాను ప్రసాద్‌లతో 260 పైగా మార్కులు సాధించిన 45 మందిని సన్మానించారు. అలాగే 9 వతరగతి ప్రవేశ పరీక్షా పలితాలలో ప్రతిభ చూపిన అశ్వర్థా, ఎన్‌డీఏకు ఎంపికైన జాన్‌సన్, రూపేష్, జయంత్, అభిరామ్, రఘునందన్, ప్రణవ్‌లను బీజేపీ జాతీయ నాయకులు శేఖర్‌జీ, స్కూల్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్ ఉమాదేవిలు అభినందించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ తమ రేయాన్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. సివిల్ సర్వెంట్స్‌గా, ఇంజనీరింగ్, మెడికల్ విభాగాలు, ఎన్‌డీఏలో అవకాశాలు లభించాయన్నారు. రేయాన్ డైరెక్టర్ ఉమారెడ్డి మాట్లాడుతూ రేయాన్ స్కూల్‌లో అత్యున్నతమైన విద్యతో పాటు సామాజిక అవగాహన, ఉన్నతమైన విలువలు నేర్పుతున్నామని తెలిపారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసిన దృశ్యం

పార్టీ అభివృద్ధికి పనిచేసిన వారికే గుర్తింపు

బీజేపీ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్



ఘట్‌కేసర్: పార్టీ అభివృద్ధికి పనిచేసిన వారికే తగిన గుర్తింపు లభిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. ఆదివారం మండల కమిటీని ఘట్‌కేసర్‌లో ఆయన ప్రకటించారు. బీజేపీ ఘట్‌కేసర్ మండల ఉపాధ్యక్షులుగా జయ ఎరుపుల, కృష్ణయాదవ్, సురేష్, బాలరాజు, ప్రధాన కార్యదర్శులుగా భాస్కర్, మన్నం, కార్యదర్శులుగా నరేష్, సుధాకర్, ఉరిత్విక్, రమేష్‌నాయుడు, కోశాధికారిగా సంధ్యరాణిని నియమించారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ గద్దెనెక్కేది ఖాయమన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే అభినందన



అల్వాల్: వైజాగ్‌లో నిర్వహించిన నేషనల్ బాండీ ఫెడరేషన్ కప్– 2025లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన యాప్రాల్ అర్ష స్కేటింగ్ అకాడమీ విద్యార్థులను ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టోర్నమెంట్‌లో అత్యధిక పతకాలు సాధించి చాంపియన్ ట్రోఫీని గెలుచుకోవడం రాష్ట్రం, అకాడమీకి గర్వకారణమన్నారు. కోచ్ ఎండీ.నసీరుద్దీన్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అల్వాల్: తెలంగాణ, తమిళ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అల్వాల్ డివిజన్ కొత్తబస్తీలోని అంబేడ్కర్ కమ్యూనిటీహాల్‌లో లైఫ్ లైన్ తులసీ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విశాల్, రాకేష్, అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.45 లక్షలతో సీసీ రోడ్డు పనులు

బోడుప్పల్: మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మేడ్చల్ నియోజకవర్గ బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ అన్నారు. రాజలింగం కాలనీ ఫేస్–2లో రూ. 45లక్షలతో ఆదివారం సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, మైనార్టీ అధ్యక్షులు అక్బర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయాన్ని తొలగించొద్దని ధర్నా


కీసరలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు

కీసర: కీసర వార్డు కార్యాలయాన్ని తొలగించొద్దని బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు ఆదివారం కీసరచౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ కన్వీనర్ వెంకటేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కీసర మండలాన్ని ప్రత్యేక మున్సిపాలిటీగా చేయలేదని, కీసర గ్రామపంచాయితీని దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనం చేశారన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీకి కీసర నుంచి వెళ్లాలంటే చాలా దూరం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి తమ వార్డు కార్యాలయాన్ని తమకే ఉంచాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ముద్దం వెంకటేష్, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు రాజు, మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్, రాగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కీసరలో 175వ జ్ఞానమాల

హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆస్ట్రేలియా బృందం


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


ఆస్ట్రేలియా బృందాన్ని సత్కరిస్తున్న అంబేడ్కర్ సంఘం సభ్యులు

కీసర: కీసరలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో 175వ జ్ఞానమాల కార్యక్రమం జరిగింది. ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఆస్ట్రేలియన్ డెలిగేషన్ మినిస్టర్ లీటర్లామిస్, ఆస్ట్రేలియా ప్రభుత్వ విప్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పాలిన్ రిచర్డ్, పార్లమెంటరీ సెక్రటరీ షీనావాట్, పార్లమెంట్ సభ్యులు బెలిండా విల్సన్, జులియన్ ఆడిషన్‌లు హాజరై బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాంప్రదాయపద్ధతిలో బోనాలు, బతుకమ్మలతో కీసర మహిళలు ఆస్ట్రేలియా బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కీసరలో నిర్వహించిన 175వ జ్ఞానమాల కార్యక్రమానికి ఆస్ట్రేలియా నుంచి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆస్ట్రేలియన్ డెలిగేషన్ మినిస్టర్ పార్లమెంట్ సెక్రటరీ షీనాకి అంబేడ్కర్ చిత్రపటాన్ని బహూకరించి సత్కరించారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఆస్ట్రేలియా డెలిగేషన్ కో–ఆర్డినేటర్లు అనిల్ కొలను, ఫిన్నీమ్యాట్, డెలిగేషన్ కన్వీనర్ గుర్రం శ్రీధర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.



కీసర రామలింగేశ్వరుడి సన్నిధిలో..

కీసర: కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామిని ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆస్ట్రేలియన్ డెలిగేషన్ మినిస్టర్ లీటర్లామిస్, ఆస్ట్రేలియా ప్రభుత్వ విప్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పాలిన్ రిచర్డ్, పార్లమెంటరీ సెక్రటరీ షీనావాట్, పార్లమెంట్ సభ్యులు బెలిండా విల్సన్, జులియన్ ఆడిసన్‌లు దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ముగిసిన బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం


అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా వేపాకులు, పసుపు, కుంకుమతో బోనాలను అందంగా అలంకరించారు. కుటుంబసభ్యులతో కలిసి బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సంజీవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, ఎఫ్‌ఎస్‌సీఎస్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీలు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గోపాల్‌రెడ్డి, జంగయ్య ముదిరాజ్, బిక్షపతిగౌడ్, మాధవరెడ్డి, వామన్‌రెడ్డి, మశ్చేందర్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్నాయ్ !

భయాందోళనలో స్థానికులు



పెచ్చులూడుతున్న దృశ్యం

మేడ్చల్ : గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని 14వ వార్డులో తాగు నీటి ఓవర్ హెడ్‌ట్యాంక్ శిథిలావస్థకు చేరి, పెచ్చులూడుతుంది. ఈ ట్యాంక్‌ను నిర్మించి దాదాపు 5 దశాబ్దాలవుతోంది. ప్రస్తుతం వాటర్ ట్యాంక్ కింది భాగంలో పెచ్చులు ఊడిపోయి, ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉంది. గత కొద్దిరోజులుగా వాటర్ ట్యాంక్‌పై పెచ్చు ఊడి పడటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ఈ వాటర్‌ట్యాంక్‌కు గతంలో గ్రామ పంచాయితీ పాలకులు మరమ్మతులు చేశారు. ప్రస్తుతం ఓవర్‌హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతుండటం, పక్కన ఓ వైపు ప్రాథమిక పాఠశాల, మరోవైపు నివాసగృహాలు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు జంకుతున్నారు. వర్షాకాలం మొదలవ్వడంతో భారీగా వర్షాలు, ఈదురు గాలుల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే ట్యాంకుకు తిరిగి మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

కార్పొరేటర్ పాదయాత్ర


మారుతీనగర్‌లో పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

గౌతంనగర్: మల్కాజిగిరి డివిజన్ మారుతీనగర్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుపై మొక్క నాటాలని కోరారు. అదే విధంగా కాలనీవాసులు తెలపిన పలు సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సూచనలు చేశారు. కాలనీ అధ్యక్షులు శంఖు, ప్రధాన కార్యదర్శి హరినాథ్‌గౌడ్, జైకృష్ణ, ఆనంద్, శంకర్, అంజి, సుబ్రహ్మణ్యం, జ్ఞానేశ్వర్, రవి, జశ్వంత్, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.